# నోయిడా కార్మికులను తక్షణం విడుదల చేయాలి

**కేసులు రద్దుచేసి యూనియన్ల నాయకులతో చర్చలు జరపాలి – యు.పి,హర్యానా ప్రభుత్వాలకు ఎఐటియుసి డిమాండ్**

### నాలుగు లేబర్‌కోడ్స్ కార్మికులను బానిసత్వంలోకి నెట్టేశాయి

### అన్యాయం,అణచివేత వల్ల కార్మికుల్లో అశాంతి చెలరేగింది

**న్యూఢిల్లీ:** నోయిడాలో వేలాదిమంది కార్మికులకు అణచివేతకు గురిచేయడాన్ని ఎ.ఐ.టి.యు.సి తీవ్రంగా ఖండించింది. మంచి వేతనాలు, ఉత్తమ స్థాయి పరిపరిస్థితుల వాతావరణాన్ని కోరుతూ వేలాదిమంది కార్మికులు రెండు రోజులుగా నిరసన తెలియజేస్తున్నారు. వేతనాల విషయంలో వారికి అన్యాయం జరగడంతో సోమవారం (ఏప్రిల్ 13) వారు తీవ్రస్థాయిలో ఆందోళన చేపట్టారు. అరెస్టు చేసిన వందలమంది కార్మికులను తక్షణం విడుదల చేయాలని, వారిపై బనాయించిన కేసులు రద్దు చేయాలని మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఉత్తరప్రదేశ్, హర్యానా ప్రభుత్వాలను ఎ.ఐ.టి.యు.సి డిమాండ్ చేసింది. వేతనాలు, పరిస్థితుల మెరుగులకోసం కార్మికులు కోరుతున్న న్యాయబద్ధమైన డిమాండ్ల పరిష్కారానికి వెంటనే కేంద్ర కార్మిక సంఘాలకు చెందిన రాష్ట్రస్థాయి నాయకులతో చర్చలు జరపాలని,కార్మికులు ఎదుర్కొంటున్న రోజువారీ సమస్యలు,బాధలను కూడా పరిష్కరించాలని ఎ.ఐ.టి.యు.సి జాతీయ ప్రధాన కార్యదర్శి అమర్‌జీత్ కౌర్ డిమాండ్ చేశారు.

కనీస వేతనాలు పెంచాలని, ఎనిమిది గంటల పని సమయానికి, ఓవర్ టైమింగ్‌కు చట్టానికి అనుగుణంగా రెట్టింపు చెల్లింపులు ఇవ్వాలన్న న్యాయబద్ధమైన డిమాండ్లకోసం చేపట్టిన ఆందోళన కార్యక్రమాన్ని యాజమాన్యం దుష్టబుద్ధితో, దుర్భాషలాడుతూ అపఖ్యాతాపాలు చేసేందుకు ప్రయత్నించడాన్ని అమర్‌జీత్ కౌర్ తీవ్రంగా ఖండించారు. కార్మికుల పని ప్రదేశం సురక్షితంగా ఉండాలని, వారికి సామాజిక భద్రత ఇవ్వాలని కోరడంతోపాటు ఇతర డిమాండ్లు కూడా పరిష్కరించాలని అడుగుతున్నారని, కానీ సమస్యల పరిష్కారానికి వారితో సంభాషణలు చేయకుండా అందుకు అనుమతించకుండా నోయిడాలో యూనియన్ నాయకులను గృహ నిర్బంధాలకు గురిచేయడం,కార్మికులతో మాట్లాడేందుకు అవకాశం ఇవ్వకపోవడం చాలా తీవ్రంగా విచారించాల్సిన విషయమని విమర్శించారు. ఆందోళన చేస్తున్న కార్మికులపై మహిళా కార్మికులు, పురుషులు అనే విచక్షణ లేకుండా పోలీసులు బల ప్రయోగం చేయడాన్ని ఖండించారు. కార్మికులను రెచ్చగొట్టేవిధంగా ప్రవర్తించారని విమర్శించారు.

దేశంలో నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరుగుతున్నప్పటికీ కూడా గడచిన పది సంవత్సరాలుగా దేశవ్యాప్తంగా కార్మికులకు కనీస వేతనాల సవరణ చర్యలను ప్రభుత్వం చేపట్టలేదు, చాలా పారిశ్రామిక వాడలలో కార్మికులకు ఇదే పరిస్థితి ఎదురైంది. కాంట్రాక్టు కార్మికులు,వలస కార్మికులు చాలా దయనీయమైన పరిస్థితుల్లో జీవిస్తున్నారు, కనీస సదుపాయాలు కూడా లేకుండా వారు నిత్య జీవన కార్యకలాపాలను కొనసాగిస్తున్నారు. వారు ఏకాకులుగా ఈ ఉద్యమం చేపట్టలేదు, రెండు నెలలక్రితం వేలాది మంది కాంట్రాక్టు కార్మికులు బరౌనీ రిఫైనరీ ప్రాంతాలలో ఇదేవిధంగా ఆందోళన బాట పట్టారు. ఆ తర్వాత పానిపట్‌లో కూడా వేలాది మంది కార్మికులు ఆందోళన చేశారు. సూరత్‌లో కూడా కార్మికులు ఇదేవిధంగా వీధుల్లోకి వచ్చి ఆందోళన చేశారు. మార్చినెలాఖరున మనేసార్‌లో ఈ ఆందోళన ప్రారంభమైంది. యాజమాన్యం, కార్మిక పాలనావిభాగం కూడా వారికి ఎలాంటి సమాధానం ఇవ్వకుండా తప్పించుకొవడంతో ఏప్రిల్ ఎనిమిదో తేదీ నాటికి కార్మికులు వీధుల్లోకి వచ్చి ఆందోళన చేశారు. దీంతో పోలీసులు వారి పట్ల అమానుషంగా ప్రవర్తించారు, వారిపై దాడి చేశారు. దీంతో అశాంతి మరింతగా పెరిగిపోయింది, దీంతో వందలమంది కార్మికులను అరెస్టు చేసి వారికి వ్యతిరేకంగా లేనిపోని కేసులు నమోదు చేశారు. దేశంలో కేంద్ర కార్మిక సంఘాల ప్రతినిధులుగా మేం చెబుతున్నాం, దేశవ్యాప్తంగా కార్మికుల పని ప్రదేశాలలో యాజమాన్యాలు కార్మిక చట్టాలను ఉల్లంఘించడం సర్వసాధారణంగా జరుగుతోంది. ఈ ప్రదేశాలలో ఎలాంటి తనిఖీలు ఉండవు. కార్మికులకు జరుగుతున్న అన్యాయాన్ని ఎవ్వరూ పట్టించుకోరు. పని ప్రదేశాలలో ఎదురయ్యే బాధల గురించి ఆలోచించరు. పనిప్రదేశంలో కార్మికులకు భద్రత ఉండదు. వారికి సరైన వేతనాలు ఉండవు. విలువైన ప్రాణాలు పోతుంటే రాజీ పడుతున్నారు. అనేక మంది కార్మికులు ఈ ప్రమాదాల వల్ల తమ పనిసామర్థ్యాన్ని కోల్పోతున్నారు. దానివల్ల ఉద్యోగాలు కోల్పోతున్నారు, వారికి ఎలాంటి న్యాయం జరగడంలేదు. మొత్తంగా చూస్తే కార్మికుల హక్కులను తిరస్కరిస్తున్నారు. అనేక సందర్భాలలో ఈ సమస్యలను ప్రస్తావించినాగానీ వాటిని పరిష్కరించడం లేదు. సామూహికంగా కార్మికులందరూ ఏకమై చర్చించి పరిష్కారం పొందడానికి అనుమతించడంలేదు. కేంద్ర ప్రభుత్వం కూడా చాలా ఘోరమైన నాలుగు కార్మిక చట్టాలను తీసుకువచ్చింది, యాజమాన్యాలు కార్మిక చట్టాలను ఉల్లంఘించడాన్ని చట్టబద్ధం చేసింది, 15 కేంద్ర చట్టాలను, మరో 29 ఇతర చట్టాలను కూడా నామరూపాలు లేకుండా తుడిచిపెట్టారు. వీటన్నింటినీ కలిపి చివరకు యాజమాన్యాలకు అనుకూలంగా ఉండేవిధంగా నాలుగు లేబర్ కోడ్స్‌గా మార్చారు. ఇప్పుడు కార్మికుల పని గంటలు పెంచేశారు. ఈ నాలుగు లేబర్ కోడ్స్ ఈనాడు దేశంలో కార్మికులను బానిసత్వంలోకి నెట్టేశాయి. దీనివల్ల కార్మికులకు పని భద్రత లేదు. యూనియన్లను కూడా రిజిస్ట్రేషన్లు చేయించుకోనివ్వడంలేదు. కార్మిక సంఘాలకు గుర్తింపులను తొలగిస్తున్నారు. కార్మిక సంఘాలను, నాయకులను చర్చలకు అనుమతించకపోవడంవల్ల ఎక్కడా సమస్యలకు పరిష్కారాలు లేకుండా పోయాయి. గడచిన మూడు నెలల్లో కార్మికులలో తీవ్ర అసంతృప్తి పెరిగిపోయింది. ఇది తీవ్ర ఆందోళనరూపం దాల్చింది. ఇది పారిశ్రామిక అశాంతి చెలరేగింది అని ఎ.ఐ.టి.యు.సి ప్రధాన కార్యదర్శి అమర్‌జీత్ కౌర్ తన ప్రకటనలో తీవ్రంగా విమర్శించారు.



## రోడ్డు భద్రత ప్రభుత్వంతో పాటు ప్రజలది

### 'అరైవ్ అలైవ్' ప్రారంభోత్సవంలో మంత్రి పొన్నం ప్రభాకర్

**ప్రజాపక్షం/సిటీ బ్యూరో :** రోడ్డు భద్రత కేవలం ప్రభుత్వానిదే కాదని ప్రజలది కూడా అని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఖైరతాబాద్‌లోని రవాణాశాఖ కార్యాలయంలో మంగళవారం 'అరైవ్ అలైవ్' కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 99రోజుల పాటు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారికి రూ.25వేలు సహాయం అందిస్తున్నామని చెప్పారు. రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు గోల్డెన్ అవర్‌లో సహాయపడితే ప్రాణాలు కాపాడగలమని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ, అవగాహన కార్యక్రమాలతో మరణాలను తగ్గిస్తున్నామని చెప్పారు. రోడ్డు భద్రతపై ప్రజలు, వాహనదారులు సామాజిక భాధ్యతో ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి, ఆర్టీసి, రవాణశాఖ అధికారులు పాల్గొన్నారు.

### ఉష్ణోగ్రతలు పెరుగుతున్నందున

## ప్రజలు అత్యంత అప్రమత్తం

### మంత్రి సీతక్క

**ప్రజాపక్షం/హైదరాబాద్:** రాష్ట్ర వ్యాప్తంగా ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర పంచాయతి రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క విజ్ఞప్తి చేశారు. ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకుని పంచాయతి రాజ్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీలు, మండల కేంద్రాల్లో చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని జిల్లా అధికారులకు ఆదేశించారు. ఈ చలివేంద్రాలను తక్షణమే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో తనను కలిసిన మీడియాతో సీతక్క మాట్లాడుతూ తీవ్ర ఎండల నేపథ్యంలో ప్రజలు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు బయటికి రావడం నివారించాలని సూచించారు. అత్యవసర పనులు ఉంటే ఉదయం 6 గంటల నుండి 10 గంటల మధ్యలో పూర్తి చేసుకోవాలని, మిగిలిన సమయాల్లో ఇంటి వద్దనే ఉండటం శ్రేయస్కరమని అన్నారు. ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న కార్మికులకు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఎండలో పని చేయాల్సి వస్తే తలకు తలపాగా ధరించడం, శరీరాన్ని కాపాడుకోవడం, సమీపంలో తాగునీరు ఉంచుకోవడం తప్పనిసరి అని అన్నారు. పనిస్థలాల్లో మంచినీటి సదుపాయం కల్పించాలని ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్టు తెలిపారు. ఉపాధి హామీ పనుల్లో హాజరు నమోదును కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఫేషియల్ రికగ్నిషన్ విధానంతో కార్మికులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని, అయినప్పటికీ ఆ నిబంధనలను అమలు చేయాల్సిన పరిస్థితి ఉందని మంత్రి వివరించారు.



## రాష్ట్రంలో సోషలిజం లేకుండా పోయింది

### కల్వకుంట్ల కవిత

**ప్రజాపక్షం/హైదరాబాద్:** సోషలిజం వర్ధిల్లాలని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆకాంక్షించే వారని, కానీ దురదృష్టవశాత్తు తెలంగాణ రాష్ట్రంలో ఆ పరిస్థితి లేకుండా పోయిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. రాష్ట్రంలో ఏ ప్రాజెక్ట్‌ను నిర్మించినప్పటికీ దళితులకు చెందిన అసైన్డ్ భూములనే ప్రభుత్వాలు స్వాధీనం చేసుకుంటున్నాయని ఆరోపించారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా 'ది యునైటెడ్ ఫోరం ఫర్ ఎస్‌సి,ఎస్‌టి ఎంప్లాయిస్' ఆధ్వర్యంలో సోమవారం అర్ధరాత్రి 12 గంటలకు ట్యాంక్‌బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన జయంతి వేడుకల్లో కవిత పాల్గొని, నివాళులర్పించారు. అనంతరం మంగళవారం జాగృతి కార్యాలయంలో అంబేద్కర్ విగ్రహానికినివాళులర్పించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ నల్లమలలోని సహజ సంపదను కొల్లగొట్టేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెంచులను బలి చేస్తున్నాయని కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. చెంచులను అడవికి దూరం చేసే ప్రయత్నాలు మానుకోవాలన్నారు.



## తెలంగాణ పోలీస్ అకాడమీలో అంబేద్కర్ జయంతి

**ప్రజాపక్షం/హైదరాబాద్:** తెలంగాణ పోలీస్ అకాడమీ డాక్టర్ అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అకాడమీ అధికారులు అంబేద్కర్ చిత్రపటానికి పూలదండలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టిజిపిఎ అసిస్టెంట్ డైరెక్టర్లు భరత్ ,రాంబాబు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాతగా అంబేద్కర్ దేశానికి చేసిన అపార సేవలను స్మరించారు. రాజ్యాంగ రచనా కమిటీ ఛైర్మన్‌గా ఆయన రూపొందించిన రాజ్యాంగం వల్లనే భారతదేశ ప్రజలు ఈ రోజు స్వేచ్ఛ, సమానత్వం మరియు న్యాయం వంటి మౌలిక హక్కులతో జీవిస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అకాడమీకి చెందిన డిఎస్‌పి తిరుపతి రిజర్వ్ ఇన్స్పెక్టర్లు మహేష్,అబ్దుల్ నాయర్,ప్రవీణ్,రామకృష్ణ శ్రీరాజ్, ఫణి, అధికారులు పాల్గొన్నారు.

**డిజిపి కార్యాలయంలో..**



**ప్రజాపక్షం/హైదరాబాద్:** తెలంగాణ డిజిపి కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా శాంతి భద్రతల అదనపు డిజిపి మహేష్ ఎం. భగవత్ ముఖ్య అతిథిగా విచ్చేసి, కార్యాలయంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి గౌరవ వందనం సమర్పించారు. ఈ వేడుకల్లో డిజిపి కార్యాలయానికి చెందిన పలువురు పోలీసు అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొని బాబాసాహెబ్ అంబేద్కర్ కు పూలమాలలతో ఘన నివాళులర్పించారు.

## తప్పుడు ప్రచారంపై చర్యలు తీసుకోండి


### పోలీసు కమిషనర్‌కు మంగ్లి ఫిర్యాదు



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** తనపై సోషల్ మీడియాలో, ఇతర వేదికల ద్వారా జరుగుతున్న తప్పుడు ప్రచారంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ గాయని మంగ్లీ మంగళవారం హైదరాబాద్ పోలీసు కమిషనర్ విసి సజ్జనార్‌ను కలిసి ఫిర్యాదు చేశారు.ఎటువంటి ఆధారాలు లేకుండా న్యాయవాది సుబ్బారావు అనే వ్యక్తి తనపై దుష్ప్రచారాలకు పాల్పడుతున్నారని, దీనివల్ల తన వ్యక్తిత్వానికి భంగం వాటిల్లుతోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. గత కొంతకాలంగా ఉద్దేశపూర్వకంగా తనను లక్ష్యంగా చేసుకుని అసత్య ఆరోపణలు చేస్తున్న న్యాయవాదిపై కఠిన చర్యలు తీసుకోవాలని మంగ్లీ ఈ సందర్భంగా కమిషనర్‌ను కోరారు.

## కాంగ్రెస్ హామీలపై పోరాడాలి

### బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి.రామారావు



**ప్రజాపక్షం/హైదరాబాద్:** 'కామారెడ్డి డిక్లరేషన్,చేవెళ్ళ డిక్లరేషన్,వరంగల్ రైతు, యువజన, విద్యార్థి, మహిళా డిక్లరేషన్ల పేరుతో కాంగ్రెస్ పార్టీ చేసిన మోసపూరిత హామీలపైన పోరాడాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి.రామారావు పిలుపునిచ్చారు. ఏప్రిల్ 27న బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం, జగిత్యాలలో బహిరంగ సభ ఈ రెండు కార్యక్రమాల తర్వాత మే,జూన్ నెలల్లో ఎక్కడో ఒక ప్రాంతంలో ఎస్‌సి,ఎస్‌టి సభలను నిర్వహిస్తామన్నారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో అంబేద్కర్ చిత్రపటానికి కెటిఆర్‌తో పాటు పలువురు బిఆర్ఎస్ నాయకులు మంగళవారం పూలమాలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా కె టిఆర్ మాట్లాడుతూ 'బోధించు, సమీకరించు, పోరాడు' అనే బాబా సాహెబ్ అంబేద్కర్ చెప్పిన మాటల ప్రకారమే కెసిఆర్ ప్రజలను సమీకరించి, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అవశ్యకతను వివరించి,అడుగడుగునా పోరాడి, చివరకు చావు నోట్లో తలపెట్టి రాష్ట్రాన్ని సాధించారన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 అనేది లేకపోతే ఇవాళ తెలంగాణ రాష్ట్రమే లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అంబేద్కర్‌ను తమ రాజకీయ అవసరాల కోసం వాడుకుందే, కానీ ఎప్పుడూ గౌరవించలేదని ఆరోపించారు. నాటి నెహ్రూ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ కాలంలోనే అంబేద్కర్‌కు భారతరత్న ఇవ్వలేదన్నారు. ఈ కార్యక్రమంలో శాసనమండలిలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు మధుసూదన చారి, మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, గంగుల కమలాకర్,వేముల ప్రశాంత్ రెడ్డి, కొప్పుల ఈశ్వర్ ,వి. శ్రీనివాస్ గౌడ్, ఎంపి వద్దిరాజు రవిచంద్ర,మాజీ ఎంపి రావుల చంద్రశేఖర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్,పొన్నాల లక్ష్మయ్య, ఎర్రోళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా హుస్సేన్ సాగర్ తీరాన ఉన్న 125 అడుగుల భారీ అంబేద్కర్ విగ్రహానికి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పూలమాలలు వేసి వారు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కెటిఆర్, బిఆర్ఎస్ నాయకులు విగ్రహం కింద ఉన్న భవనంలోని మ్యూజియంను సందర్శించారు. అక్కడ ఏర్పాటు చేసిన అంబేద్కర్ జీవిత విశేషాలను, చారిత్రక ఘట్టాలను వారు ఆసక్తిగా తిలకించారు.

## అక్రమ నిర్మాణాలపై 'హైడ్రా' ఉక్కుపాదం

**అనుమతులు లేకుండా నిర్మాణాలు – ముఖీం సోదరుడి అక్రమ కట్టడాల కూల్చివేత**

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మండలం ఐలాపూర్ గ్రామంలో దశాబ్దాలుగా కొనసాగుతున్న భూ ఆక్రమణలకు హైడ్రా చరమగీతం పాడింది. న్యాయవాది ముసుగులో ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్న ఎం.ఏ. ముఖీం, ఆయన సోదరుడు అజీంల అక్రమ సామ్రాజ్యంపై హైడ్రా అధికారులు విరుచుకుపడ్డారు. శనివారం జరిగిన ఈ కూల్చివేతలతో స్థానిక గిరిజన తండా వాసులు, గ్రామస్థులు బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. ముఖీం సోదరుడైన ఎం.ఏ. అజీం దుబాయోలో ఉంటూ, తన అనుచరుల ద్వారా ఐలాపూర్‌లోని ప్రభుత్వ భూమిలో ఎటువంటి అనుమతులు లేకుండా 6 అంతస్తుల అపార్ట్‌మెంట్‌ను నిర్మించారు. ఈ భవనానికి ఎలాంటి అనుమతులు లేవని 2025 జూన్ 25న హైడ్రా షోకాజ్ నోటీసు ఇచ్చింది. జూలై 3న 'స్పీకింగ్ ఆర్డర్' జారీ చేస్తూ, 15 రోజుల్లోగా స్వచ్ఛందంగా తొలగించాలని ఆదేశించింది. హైడ్రా నోటీసుల గురించి తెలుసుకున్న వినియోగదారులు ఆ భవనంలోని 45 ఫ్లాట్లలో ఒక్కటి కూడా కొనడానికి ముందుకు రాలేదు. భవనం ఖాళీగా ఉంటే కూల్చివేస్తారని భావించిన అజీం, తన అనుచరులను, అమాయక ప్రజలను సుమారు 20 ఫ్లాట్లలో అద్దెకు దించి, అది నివాస ప్రాంతమని నమ్మించే ప్రయత్నం చేశారు. శనివారం ఉదయం రెవెన్యూ, మున్సిపల్, పోలీసు శాఖలతో కలిసి హైడ్రా భారీ ఆపరేషన్ ప్రారంభించింది. భవనంలో ఉన్న కొద్దిమంది అద్దెదారులను ఖాళీ చేయించడానికి హైడ్రా అధికారులు రోజంతా సమయం ఇచ్చారు. హైడ్రా, డిఆర్‌ఎఫ్ సిబ్బంది స్వయంగా రంగంలోకి దిగి, అద్దెదారుల సామాన్లను భద్రంగా కిందకు చేర్చారు. అందరూ ఖాళీ చేసిన తర్వాతే శనివారం రాత్రి కూల్చివేత ప్రక్రియ ప్రారంభించారు. కొందరు సోషల్ మీడియాలో కూల్చివేతలపై గందరగోళం సృష్టించే ప్రయత్నం చేయగా, హైడ్రా వాటిని ఖండించింది. పేదల ఇళ్ల జోలికి వెళ్లడం లేదని, కేవలం అక్రమ కట్టడాలనే తొలగిస్తున్నామని స్పష్టం చేసింది. సర్వే నెంబర్లు 1 నుంచి 220 వరకు ఉన్న భూమి స్వరూపం మార్చకూడదని గతంలో హైకోర్టు స్టే ఉన్నప్పటికీ, ముఖీం అక్కడ 40 ఎకరాల ఫామ్ హౌస్, గెస్ట్ హౌస్ నిర్మించారు. హైడ్రా ఈ గెస్ట్ హౌస్‌ను కూల్చివేసి, మిగిలిన 40 ఎకరాలకు ఫెన్సింగ్ వేసి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుంది. హైడ్రా ఎప్పుడూ పేదల పక్షమే. ప్రభుత్వ భూములను కాపాడటమే మా లక్ష్యం. ముఖీం వంటి ఆక్రమణదారుల పీడ విరగడైందని ప్రజలు హర్షం వ్యక్తం చేయడం మా బాధ్యతను మరింత పెంచింది.' అని హైడ్రా అధికారులు తెలిపారు. దశాబ్దాల నాటి అరాచకానికి ముగింపు పలకడంపై ఐలాపూర్ తండా వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. పేదల ఇళ్లపై ఎలాంటి చర్యలు ఉండవని, భవిష్యత్తులో ఇలాంటి అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హైడ్రా అధికారులు హెచ్చరించారు.





## ఫైర్ ఉల్లంఘనులపై ఇకనుంచి క్రిమినల్ చర్యలు

### ఫైర్ డిజి విక్రమ్‌సింగ్ మాన్

**ప్రజాపక్షం/హైదరాబాద్:** అగ్నిమాపక శాఖ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై ఇక నుంచి క్రిమినల్ చర్యలు చేపడుతామని అగ్నిమాపక శాఖ డిజి విక్రమ్‌సింగ్ మాన్ పేర్కొన్నారు. ఇందుకోసం అగ్నిమాపక చట్టంలో మార్పులు చేస్తున్నామని తెలిపారు. ఉల్లంఘనులపై కేవలం సివిల్ కేసులు నమోదు చేయడంతో భయంలేకుండా పోయిందని క్రిమినల్ చర్యలు చేపట్టడం ద్వారా అగ్ని ప్రమాదాలను నివారించేందుకు దోహదపడుతుందని ఆయన అన్నారు. గచ్చిబౌలి వట్టినాగులపల్లిలోని తెలంగాణ రాష్ట్ర అగ్నిమాపక శాఖ శిక్షణ సంస్థలో మంగళవారం ఆయన అగ్నిమాపక శాఖ వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడుతూ ఈ వారోత్సవాలు ఈ నెల 14 నుంచి 20 తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతాయన్నారు. 1944 ఏప్రిల్ 14న ముంబై విక్టోరియా డాక్‌లో జరిగిన ఘోర అగ్ని ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన 66 మంది అగ్నిమాపక సిబ్బంది త్యాగాన్ని స్మరించుకుంటూ ప్రతి ఏటా రాష్ట్రంలో వారోత్సవాలను జరుపుకుంటున్నామన్నారు.వారోత్సవాల్లో భాగంగా ముఖ్యంగా ప్రజల్లో అగ్ని ప్రమాదాలపై అవగాహన పెంపు కోసం విస్తృత కార్యక్రమాలు రూపొందించుకోవడం జరిగిందని తెలిపారు. సేఫ్ స్కూళ్లు, సేఫ్ హస్పటల్స్‌తో పాటు నివాసిత భవనాల్లో ఈ ఏడాది థీమ్‌తో అగ్ని ప్రమాదాల నివారణలో సమాజం మొత్తం భాగస్వామ్యం కావాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.2024లో 8,524 కాల్స్‌కు స్పందించగా, 2025లో 8,875 కాల్స్‌కు సేవలు అందించారు. 2026లో ఇప్పటివరకు 2,603 కాల్స్‌కు స్పందించారు. అగ్ని ప్రమాదాల్లో 185 మంది ప్రాణాలు కోల్పోయినప్పటికీ, 260 మందిని రక్షించగలిగినట్లు ఆయన తెలిపారు.ప్రజల్లో అవగాహన కోసం పోస్టర్లు, స్టిక్కర్లు, పాంప్లెట్లు విడుదల చేశారు. 14 నుంచి 20 వరకు ఫైర్ డ్రిల్స్, అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు, శిక్షణ శిబిరాలు నిర్వహిస్తామన్నారు. ఆసుపత్రులు, పాఠశాలలు, షాపింగ్ మాల్స్, పరిశ్రమలు వంటి ప్రమాదకర ప్రాంతాల్లో ప్రత్యేక తనిఖీలు చేపడతామన్నారు.

**అత్యవసర డోర్ లాక్ చేయకూడదు...**

స్కూళ్లు, ఆసుపత్రులు, పరిశ్రమలు, వ్యాపార కేంద్రాలలోని బహుళ అంతస్థుల భవనాల్లో అత్యవసర డోర్‌లను లాక్ చేయకూడదని విక్రమ్‌సింగ్ మాన్ విజ్ఞప్తి చేశారు. అంత్యవసర డోర్‌లను లాక్ చేయడం వల్ల ప్రమాదం సంభవించిన సమయంలో తప్పించుకునే అవకాశం లేకుండా పోతుందని, తద్వారా ఎక్కువ ప్రాణహాని జరిగే అవకాశాలు ఉన్నాయన్నారు. అత్యవసర డోర్‌లను లాక్ చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. అనంతరం శిక్షణా సంస్థ మైదనంలో 35 మీటర్ల ఎత్తు వరకు మంటలను ఆర్పే సరికొత్త అగ్నిమాపక వాహనంతో మంటలను ఎలా ఆర్పుతారో సిబ్బంది ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ శిక్షణ సంస్థ డైరెక్టర్ జి.వి.నారాయణరావు, అదనపు డైరెక్టర్ బిజెఇ ప్రసన్నకుమార్,జోన్ అధికారులు బి.సుధాకర్‌రావు, హరినాథ్‌రెడ్డి, జిల్లా అధికారి టి.మహేందర్‌లు పాల్గొన్నారు.

## ధీమాగా జలసంధి దాటిన చైనా నౌక

### జలసంధి మా నియంత్రణలోనే ఉంది : ఐఆర్‌జిసి

**టెహ్రాన్:** హోర్ముజ్ జలసంధి ప్రాంతంలో 14 అమెరికా యుద్ధ నౌకలు దిగ్బంధన చర్యలను పర్యవేక్షిస్తున్నప్పటికీ కూడా దిగ్బంధనం సరిగ్గా అమలు కాలేదు. దిగ్బంధనం అమలులో ఉన్నాగానీ, చైనా నౌక చాలా ధీమాగా జలసంధిని దాటి వెళ్ళింది. మొదటి 24 గంటల్లో ఇరాన్ నౌకలు స్వేచ్ఛగా వెళ్ళాయి. కొన్ని నౌకలు తమ నిజమైన ఆచూకీ తెలియకుండా "స్పూఫింగ్" పద్ధతిలో ట్రాన్స్‌పాండర్ల ద్వారా అమెరికా సైన్యాన్ని తప్పుతోవ పట్టించి దాటి వెళ్ళాయి. మొదటి 24 గంటల్లో అమెరికా సైన్యం సంసిద్ధంగా లేకపోవడం దీనికి కారణంగా బిబిసి ప్రకటించింది. అమెరికా బ్లాకేడ్‌కు, మాటలకు పొసగలేదని విశ్లేషకులు విమర్శించారు. ఇక ఈ మార్గంలో వెళ్ళే చైనా నౌకల పరిస్థితి ఏమిటనే విషయం ప్రధాన చర్చనీయాంశంగా తెరమీదకు వచ్చింది. ఇరాన్‌తో చైనాకు గట్టి సంబంధాలు ఉన్నాయి. ఇరాన్ చమురును చైనా ఎక్కువగా తీసుకువెళుతుంది. మంగళవారం మొత్తం ఏడు నౌకలు జలసంధి దాటి వెళ్ళాయి. వీటిల్లో అమెరికా ఆంక్షలు విధించిన నౌకలు కూడా ఉన్నాయి. ఇరాన్‌తో సంబంధం ఉన్న నాలుగు నౌకలున్నాయి. ఇందులో రెండు నౌకలు ఇరాన్ ఓడరేవులను కూడా సందర్శించాయి. ఇతర దేశాలకు చెందిన మరో మూడు నౌకలు కూడా జలసంధిని దాటి వెళ్ళినట్లు అంతర్జాతీయ మీడియా ప్రకటించింది. క్రిస్టియన్నా అనే నౌకతోపాటు అమెరికా ఆంక్షలు విధించిన రిచ్‌స్టెర్రీ,ముర్లికిషన్ అనే నౌకలు కూడా సోమవారం రాత్రి జలసంధిని దాటి వెళ్ళాయి వీటిల్లో చైనాలోని లాన్షన్ నుండి బయలుదేరిన నౌక జలసంధి పశ్చిమ ప్రాంతం వైపు వెళ్ళిపోయింది. ఇరాన్‌తో తమకు చమురు ఒప్పందాలు ఉన్నాయని, ఇప్పటికే ఒప్పందాలు ఉన్న వాటి జోలికి రావొద్దని ట్రంప్‌కు చైనా అధ్యక్షుడు హెచ్చరిక చేసినట్లు వార్తలు వచ్చాయి. ఇరాన్ పోర్టు బుషెర్ నుండి వచ్చిన ఎల్పిస్ నౌక కూడా జలసంధి దాటి వెళ్లింది.

## హైదరాబాద్‌లో యూనివర్సిటీ ఆఫ్ లండన్ క్యాంపస్

### బేగంపేట్ లేక్ వ్యూ గెస్ట్‌హౌస్‌లో తాత్కాలిక క్యాంపస్

### ఫ్యూచర్ సిటీ ఎడ్యుకేషన్ జోన్‌లో శాశ్వత క్యాంపస్ నిర్మాణానికి ప్రణాళికలు


**ప్రజాపక్షం/హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రంలో విద్యావ్యాప్తి కోసం గత కొన్ని నెలలుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న కృషి ఫలించింది. ప్రతిష్టాత్మక యూనివర్సిటీ ఆఫ్ లండన్ తన ఆఫ్‌షోర్ క్యాంపస్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేయనుంది. నగరంలో ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, కాస్మోపాలిటన్ సంస్కృతి, అగ్రశ్రేణి సాఫ్ట్వేర్ కంపెనీలు ఉండటాన్ని దృష్టిలో ఉంచుకుని, అంతర్జాతీయ క్యాంపస్‌ను ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చింది. హైదరాబాద్‌ను ఎంచుకున్న తొలి అంతర్జాతీయ విశ్వవిద్యాలయంగా చరిత్రలో ఈ యూనివర్సిటీ నిలవనుంది. యుకెలోని కింగ్స్ కాలేజ్, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్, లండన్ బిజినెస్ స్కూల్ వంటి ప్రపంచ ప్రఖ్యాత సంస్థలు ఈ విశ్వవిద్యాలయం అనుబంధ కళాశాలలుగా ఉన్నాయి. తాజాగా, ఆ విశ్వవిద్యాలయమే తెలంగాణలో తన క్యాంపస్ ను ఏర్పాటు చేయనుంది. ఈ విశ్వవిద్యాలయానికి పూర్తి స్థాయి ఆఫ్‌షోర్ క్యాంపస్ గా హైదరాబాద్ ప్రాంగణం నిలువనుండడం విశేషం. పరిశోధనా సంస్థలు, సాఫ్ట్ వేర్, బయోటెక్, లైఫ్ సైన్సెస్ రంగాలు హైదరాబాద్ లో ప్రతిష్టాంగా ఉండటం వల్ల ప్రధానంగా మరిన్ని యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే) విశ్వవిద్యాలయాలు హైదరాబాద్ లో క్యాంపస్ ల ఏర్పాటుకు ఆసక్తి చూపుతున్నట్లు తెలుస్తుంది.

**భారత్ ఫ్యూచర్ సిటీలో శాశ్వత క్యాంపస్..**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న భారత ఫ్యూచర్ సిటీలో ఎడ్యుకేషన్ జోన్లో ఈ అంతర్జాతీయ విశ్వవిద్యాలయాల ప్రాంగణాల ఏర్పాటుకు అడుగులు పడుతున్నాయి. కాగా, విశ్వవిద్యాలయాలు తమ విద్యా కార్యకలాపాలను వెంటనే ప్రారంభించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం తాత్కాలిక చర్యలు తీసుకుంటోంది. నగరంలో యూనివర్సిటీ ఆఫ్ లండన్ తాత్కాలిక క్యాంపస్‌గా హైదరాబాద్ లోని లేక్ వ్యూ గెస్ట్ హౌస్‌ను వినియోగించుకునేందుకు ప్రభుత్వం అంగీకారం తెలిపింది. 2027లో విద్యా సంవత్సరంలో కార్యకలాపాలను ప్రారంభించేందుకు యూనివర్సిటీ ఆఫ్ లండన్ ప్రతినిధులు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యుజిసి)కి దరఖాస్తు ప్రక్రియను ప్రారంభించినట్లు తెలుస్తోంది. త్వరలో మరిన్ని అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలతో తెలంగాణ ప్రభుత్వం ఒప్పందాలను కుదుర్చుకునే అవకాశం ఉంది. మరోవైపు విశ్వవిద్యాలయాలు ఫ్యూచర్ సిటీలో శాశ్వత క్యాంపస్‌ల నిర్మాణాన్ని ప్రారంభించనున్నాయి.

## అంబేద్కర్ ఆశయాలు సాధించినప్పుడే నిరుపేదలకు న్యాయం

సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి జంగయ్య



**ప్రజాపక్షం/షాబాద్:** అంబేద్కర్ ఆశయాలను సాధించినప్పుడే నిరుపేదలకు న్యాయం జరుగుతుందని సిపిఐ జిల్లాకార్యదర్శి పాలమాకుల జంగయ్య అన్నారు. మంగళవారం షాబాద్ మండల పరిధిలోని మద్దూర గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. షాబాద్ మండలంలోని సర్దార్ నగర్, బొడంపహడ్, మన్‌మర్రి, షాబాద్, సీతారాంపూర్, పోతుగల్, నాగర్‌గూడ, వివిద గ్రామాల్లో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చేవెళ్ల మండల కేంద్రంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా సిపిఐ చేవెళ్ల నియోజకవర్గ ఇంచార్జ్ రామస్వామి, రైతు సంఘం సభ్యుడు ప్రభులింగ, పార్టీ అధ్యక్షుడు సత్తిరెడ్డి, నాయకులు సుధాకర్ గౌడ్, మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల, సత్యనారాయణలతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో నాయకులు పర్వతాలు, యాదగిరి, మండల కార్యదర్శి శ్రీశైలం, రాజేందర్ గౌడ్, గోపాల్, రుక్కయ్య, ఆనందం, మధు, నారాయణ, తదితరులు ఉన్నారు.

## రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు

సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషనర్ సభ్యుడు నర్సింగ్‌రావు



**ప్రజాపక్షం/రంగారెడ్డి :** సిపిఐ రాజేంద్రనగర్ మండల సమితి ఆధ్వర్యంలో మంగళవారం రాజేంద్రనగర చౌరస్తా వద్ద డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి జరుపుకున్నారు. కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషనర్ సభ్యుడు పుస్తకాల నర్సింగ్ రావు, మండల కార్యదర్శి కన్యగారి నర్సింహ్మా రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు జె.ఆనంద్ గౌడ్ హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సిపిఐ మండల కౌన్సిల్ సభ్యులు జె.సదానంద గౌడ్, మధు, జి.సత్యం, ఎఐటియుసి మండల ప్రధాన కార్యదర్శి సయ్యద్ కాజా తదితరులు పాల్గొన్నారు

## మహనీయుల ఆశయాలు కొనసాగిద్దాం

సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు నరసింహ



**ప్రజాపక్షం/ఎల్‌బి నగర్:** అంబేద్కర్ ఆశయాలను కొనసాగించే బాధ్యత మనపై ఉందని సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు బాతరాజు నరసింహ అన్నారు. మంగళవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సరూర్ నగర్ ఫోస్టు ఆఫీస్ వద్ద వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లులర్పించారు. కార్యక్రమంలో ఎఐటియుసి నాయకులు మారగోని ప్రవీణ్‌కుమార్‌గౌడ్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు రమావత్ సక్రు నాయక్, మహమ్మద్ ఇస్మాయిల్, ఉష, వర్రే ఇస్తారి, ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గ్యార క్రాంతి కుమార్, మండల కార్యదర్శి పి.వినోద్ నాయక్ పాల్గొన్నారు.

**హస్తినాపురం డివిజన్‌లో..** హస్తినాపురం డివిజన్‌లో బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు ఆందోజు సత్యంచారి ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రమావత్ పద్మనాయక్, నాగిరెడ్డి, ఉదయ్‌కుమార్‌రెడ్డి, రెడ్డిమాల కృష్ణ, కోట్ల వాసుదేవ్ పాల్గొన్నారు.

**సాహెబ్ నగర్‌లో..** సాహెబ్‌నగర్ చౌరస్తాలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జయంతి ఉత్సవాల్లో బియన్‌రెడ్డి నగర్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు కటికరెడ్డి అవిందర్‌రెడ్డి పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లులర్పించారు. కార్యక్రమంలో ముచ్చ సతీష్ కుమార్ చౌదరి, గంగం శివశంకర్, మనోజ్‌కుమార్, ఆంగోతు రాంబాబు నాయక్, రాంకోటి, సూర్య నాయక్, బాలాజీ నాయక్, చరందు నాయక్, పారందా జగన్మోహన్, యంజాల బిక్షపతి, పారంద కృష్ణయ్యపాల్గొన్నారు.

## నాగోల్ ఎస్‌ఎ డాంగే భవన్‌లో..



**ప్రజాపక్షం/రంగారెడ్డి :** అంబేద్కర్ జయంతి సందర్భంగా నాగోల్ సిపిఐ అనుబంధ ప్రజా సంఘాల కార్యాలయం ఎస్ఎ డాంగే భవన్‌లో సిపిఐ సీనియర్ నాయకులు బొడ్డుపల్లి చుక్కయ్య హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు ఎర్రోళ్ల ఉషశ్రీ, కాటేపాక యాదయ్య, బిప్రభాకర్, ఎండి అహ్మదుల్లా పాల్గొన్నారు.

## మన్సూరాబాద్ డివిజన్‌లో...



**ప్రజాపక్షం/హయత్‌నగర్:** సిపిఐ మన్సూరాబాద్ డివిజన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆందోజూ రవీంద్రచారి, ఎల్బీనగర్ నియోజకవర్గ కార్యదర్శి సామిడి శేఖర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిచారు. కార్యక్రమానికి సిపిఐ మన్సూరాబాద్ డివిజన్ అధ్యక్షులు కందుల సుధాకర్, బోయపల్లి రాములు గౌడ్, శాఖ కార్యదర్శి గంగాధర్ శీను, జి శోభ, ఆర్ లింగస్వామి, కట్ట జి యాదన్న, పార్వతమ్మ, ఇరుగు విక్రం, బొడ్డుపల్లి అశోక్, కే శ్రీను, దేవ స్వామి, అంజి, తదితరులు పాల్గొన్నారు.

# సైబరాబాద్ వ్యాప్తంగా చెరువుల ప్రక్షాళన

46 చెరువుల్లో గుర్రపుడెక్క తొలగింపు పనులు




**ప్రజాపక్షం/హైదరాబాద్ :** నగరంలోని చెరువుల పరిరక్షణతో పాటు దోమల నివారణ లక్ష్యంగా సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ కీలక చర్యలు చేపట్టింది. నివాస ప్రాంతాలకు సమీపంలో ఉన్న 46 చెరువుల్లో గుర్రపుడెక్క తొలగింపు పనులను ప్రారంభించింది. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఈ పనులను వేగవంతం చేసినట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం 11 చెరువుల్లో పనులు కొనసాగుతున్నాయి. శేరిలింగంపల్లి సర్కిల్‌లో గోపి చెరువు, చాక్లవాని చెరువు, అమీన్‌పూర్ సర్కిల్‌లో రాయసముద్రం చెరువు, ఆల్విన్ కాలనీ సర్కిల్‌లో రరిక చెరువు, అంబీర్ చెరువు, కూకట్‌పల్లి సర్కిల్‌లో కాముని చెరువు (70 శాతం పనులు పూర్తయ్యాయి), మైసమ్మ చెరువు, కంపల్లి సర్కిల్‌లో ఫాక్స్ సాగర్, నిజాంపేట్ సర్కిల్‌లో మీడికుంట చెరువుల్లో పనులు జరుగుతున్నాయి. ఇప్పటికే దుర్గం చెరువు, అలీబాగ్ చెరువుల్లో శుభ్రత పనులు విజయవంతంగా పూర్తయ్యాయని అధికారులు చెప్పారు. ఈ ప్రాజెక్ట్‌లో భాగంగా సుమారు 2.34 లక్షల చదరపు మీటర్ల మేర విస్తరించిన గుర్రపుడెక్క తొలగించేందుకు లక్ష్యంగా పెట్టుకున్నారు. మిగిలిన చెరువుల్లో త్వరలో పనులు ప్రారంభించనున్నట్లు అధికారులు చెప్పారు. గుర్రపుడెక్క తొలగింపు వల్ల నీటి ప్రవాహం మెరుగుపడటంతో పాటు చెరువుల నిర్వహణ సులభతరం అవుతుందన్నారు. పనులను నిర్దిష్ట గడువులో పూర్తి చేయడానికి నిరంతర పర్యవేక్షణ కొనసాగుతున్నట్లు అధికారులు చెప్పారు.

### సైబరాబాద్‌లో ముమ్మరంగా యాంటీ లార్వా చర్యలు

దోమల వ్యాప్తిని అరికట్టేందుకు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో యాంటీ లార్వా కార్యకలాపాలు ముమ్మరంగా కొనసాగుతున్నాయని కమిషనర్ సృజన తెలిపారు. అన్ని జోన్‌లలో సమగ్ర చర్యలు చేపట్టి, నీటి నిల్వలను తొలగించడం, గ్రూపింగ్, ఆయిల్ బాల్స్ వేయడం, ఫాగింగ్ వంటి చర్యల ద్వారా దోమల నివారణకు అధికారులు కృషి చేస్తున్నారన్నారు. శేరిలింగంపల్లి జోన్‌లో 46 కాలనీల్లో తనిఖీలు నిర్వహించి, 122 దోమల ఉత్పత్తి కేంద్రాలను గుర్తించారు. వీటిలో 17 ప్రాంతాల్లో నివారణ చర్యలు చేపట్టారు. కూకట్‌పల్లి జోన్‌లో 28 కాలనీల్లో తనిఖీలు చేసి, 101 బ్రిడింగ్ సోర్సులను గుర్తించారు. 17 ప్రాంతాల్లో నివారణ చర్యలు చేపట్టి, 4 చోట్ల ఆయిల్ బాల్స్ వేశారు. కుత్బుల్లాపూర్ జోన్‌లో 49 కాలనీల్లో తనిఖీలు నిర్వహించి, 227 దోమల ఉత్పత్తి కేంద్రాలను గుర్తించారు. వీటిలో 31 ప్రాంతాల్లో నివారణ చర్యలు చేపట్టి, 6 చోట్ల ఆయిల్ బాల్స్ వేశారు. ప్రధానంగా నిల్వ నీటిని తొలగించడం, డ్రైనేజీలు, నీటి తొట్లల్లో యాంటీ లార్వా మందులు వినియోగించడం, నిల్వ నీటి కుంటల్లో ఆయిల్ బాల్స్ వేయడం, లార్విసైడ్స్‌లో గ్రూపింగ్ చేయడం వంటి చర్యలు చేపడుతున్నారు. అలాగే నివాస ప్రాంతాల్లో క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారని వివరించారు. ప్రజల ఆరోగ్య రక్షణ కోసం ప్రతిరోజూ ఈ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని, ఉన్నతాధికారులు నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నారన్నారు. ఈ చర్యల ద్వారా దోమల వ్యాప్తి గణనీయంగా తగ్గుతుందని తెలిపారు.



## సిఆర్ ఫౌండేషన్ సేవలు ఆదర్శనీయం

కేంద్ర మాజీ మంత్రి ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు



**ప్రజాపక్షం/శేరిలింగంపల్లి :** సిఆర్ ఫౌండేషన్ చేస్తున్న సేవలు ఆదర్శనీయమని, అందుకు తన వంతు సహాయం అందజేస్తానని కేంద్ర మాజీ మంత్రి ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం కొండాపూర్‌లోని సిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నడుస్తున్న వృద్ధాశ్రమం, నీలం రాజశేఖర్‌రెడ్డి పరిశోధన కేంద్రం, సురవరం సుధాకర్‌రెడ్డి లైబ్రరీ, చిల్డ్రన్స్ లైబ్రరీ, సిఆర్ పాలిక్లినిక్, డయాగ్నస్టిక్ సెంటర్, మహిళా సంక్షేమ కేంద్రాలను ఆయన సందర్శించారు. సిఆర్ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షుడు కె.నారాయణ స్వాగతం పలుకగా, ప్రదానకార్యదర్శి, పల్లా వెంకట్‌రెడ్డి, ఉపాధ్యక్షులు కుంభంపాటి అజయ్ కుమార్, కార్యదర్శి చెన్నమనేని వెంకటేశ్వరరావు, కోశాధికారి వి. చెన్నకేశవరావు, సిఆర్ పాలిక్లినిక్ డైరెక్టర్ శ్రీమతి డాక్టర్ కె.రజనీ, డాక్టర్ అరుణ, వృద్ధాశ్రమ సలహా కమిటీ సభ్యులు రాజేంద్రరావు, యల్లపాటి వెంకటేశ్వరరావు, సాంబశివరావు, అరుణకుమారి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం కేంద్ర మాజీ మంత్రి ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సిఆర్ ఫౌండేషన్ చేస్తున్న సేవా కార్యక్రమాలు పట్ల ప్రశంసలు కురిపించారు. వృద్ధాశ్రమంలో వృద్ధుల ఆరోగ్యం పట్ల ఎంతో శ్రద్ధ వహిస్తున్నారని, మహిళలకు, విద్యార్థినిలకు సేవా కార్యక్రమాలు అందిస్తున్నారని ఆయన తెలిపారు.

## అంబేద్కర్ ఆశయాలతోనే సమాజాభివృద్ధి

రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి



**ప్రజాపక్షం/రంగారెడ్డి :** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ రూపకర్తగా, సామాజిక న్యాయం కోసం పోరాడిన మహానుభావుడని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి కొనియాడారు. మంగళవారం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ట్యాంక్ బండ్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి చిత్రపటానికి కలెక్టర్ నారాయణరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ రూపకర్తగా సామాజిక న్యాయం కోసం పోరాడిన మహానుభావుడని,ఆయన చూపిన మార్గం సమానత్వం, విద్య, స్వాభిమానం అనే విలువలపై ఆధారపడి ఉందన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాలను ఆచరించి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. విద్య ద్వారా మాత్రమే సామాజిక, ఆర్థిక పురోగతి సాధ్యమని, యువత అంబేద్కర్ బాటలో నడిచి ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు. డాక్టర్ అంబేద్కర్ దూరదృష్టి వల్లే భారతదేశం ఒక ప్రజాస్వామ్య, సమానత్వం ఆధారిత దేశంగా ఎదిగిందని, ఆయన చూపిన మార్గంలో నడవాలని, రాజ్యాంగ విలువలను ఆచరణలో పెట్టాలన్నారు. కార్యక్రమంలో జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారి రామరావు, సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## సమానత్వం కోసం అంబేద్కర్ కృషి మరువలేనిది



సైబరాబాద్ సిపి రమేష్‌రెడ్డి

**ప్రజాపక్షం/రంగారెడ్డి :**సమాజంలో సమానత్వం కోసం అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిదని సైబరాబాద్ పోలీస్ కమీషనర్ డాక్టర్ ఎం.రమేష్‌రెడ్డి కొనియాడారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని మంగళవారం సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సిపి రమేష్, అడ్మిన్ డిసిపి టి.అన్నపూర్ణ, ఇతర ఉన్నతాధికారులు, పోలీసు సిబ్బంది అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సిపి మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిఎఆర్ హెడ్‌క్వార్టర్ డిసిపి సంజీవ్, సిఎఆర్ హెడ్‌క్వార్టర్ ఎడిసిపి షమీర్, సిఎస్ డబ్ల్యు ఎడిసిపి హనుమంతురావు, ఆర్ఐలు రామారావు, వీరలింగం, అనిల్, నాగరాజు రెడ్డి, నాగరాజు, వీరారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# అంబేద్కర్ బాటలో నడిచి ఉన్నత లక్ష్యాలు సాధించాలి

అంబేద్కర్ జయంతి వేడుకల్లో వక్తలు

**ప్రజాపక్షం/రంగారెడ్డి:** విద్య ద్వారా మాత్రమే సామాజిక, ఆర్థిక పురోగతి సాధ్యమని, యువత అంబేద్కర్ బాటలో నడిచి ఉన్నత లక్ష్యాలను సాధించాలని టియుఎఫ్ఐడిసి చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంతోపాటు జిల్లెల్ గూడ, అంబేద్కర్‌నగర్, కమలానగర్, బాలాపూర్, బడంగ్పేట్‌లో అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో చల్లా నర్సింహా రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని ఘన నివాళులర్పించారు. కార్యక్రమాల్లో కవితా బాల్‌రెడ్డి, బైగల్ల బాలమణి, శ్రీశైలం, కర్మంఘాట్ హనుమాన్ టెంపుల్ డైరెక్టర్ సంతోష్ కుమార్, వెంకటేష్ గౌడ్, సిద్దాల దశరథ్, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ శ్రీను, శేఖర్‌రెడ్డి, పరుశురాం, సైదులు, ఓంకార్, యాదయ్య, బొబ్బిలి కిరణ్, సూరిబాబు, బిక్షపతి, లక్ష్మణ్, పోతురాజు, బాలకృష్ణ, రాజ్ కుమార్, శ్రీకాంత్ యాదవ్ పాల్గొన్నారు.

**తుర్కయంజాల్**: అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. ఆదిభట్ల సర్కిల్ పరిధిలోని తొర్రూరు డివిజన్ కమ్మగూడ స్వామి వివేకానంద కూడలిలో పార్టీలకు అతీతంగా తుర్కయంజాల్ మాజీ కౌన్సిలర్ కోషికే ఐలయ్య ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు కార్యక్రమానికి ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు గుండ్లపల్లి ధనరాజ్,బోసుపల్లి ప్రతాప్,ఓరుగంటి యాదయ్య,బచ్చిగళ్ళ రమేష్,,డి కిషన్,ఎలిమినేటి నరసింహారెడ్డి,కొంతం వెంకట్ రెడ్డి, వెంకటేష్ యాదవ్, వద్దీగల్ల బాబు, పి. శివ కుమార్,బొక్క వంశీధర్ రెడ్డి,రెవల్లి యాదగిరి,కాకుమాను సునీల్,దర్శన్,కొలను రవీందర్ రెడ్డి,కొత్త కురుమ మంగమ్మ పాల్గొన్నారు

### అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి

అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని రంగారెడ్డి జిల్లా రైతు సంఘం అధ్యక్షులు కొంతం మాధవరెడ్డి అన్నారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఆదిభట్ల సర్కిల్ తొర్రూరు డివిజన్ పరిధి బ్రాహ్మణపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి సిపిఐ నాయకులు, రైతు సంఘం అధ్యక్షుడు కొంతం మాధవరెడ్డి, గ్రామస్తులు, యువకులతో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కొంతం వెంకట్ రెడ్డి, సంపతీశ్వర్‌రెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు





**హయత్‌నగర్:** అంబేద్కర్ జయంతి సందర్భంగా మన్సూరాబాద్ డివిజన్‌లోని మన్సూరాబాద్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్యక్రమములో అంబేద్కర్ చిత్రపటానికి పిసిసి ప్రతినిధి జక్కిడి ప్రభాకర్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు, కార్యక్రమంలో మన్సూరాబాద్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు జక్కిడి సత్య తేజ రెడ్డి, మెరుగుమళ్ల ఈశ్వర్,విజయ్,శ్రీకాంత్ ,సంతోష్ కుమార్ , చెంగల్ చంద్రమోహన్,శివ,మున్నా జానీ,రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

**శేరిలింగంపల్లి: చందానగర్‌లో..** అంబేద్కర్ భారతజాతికి వెలకట్టలేని సేవలందించి, ముందు తరాలకు దారి చూపిన గొప్ప వ్యక్తి డా. బిఆర్ అంబేద్కర్ అని చందానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టి సీనియర్ నాయకులు కట్ల చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని నియోజకవర్గంలోని చందానగర్‌లో అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.

**కొండాపూర్ డివిజన్ పరిధిలో..**అంబేద్కర్ జయంతిని కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ షేక్ హమిద్ పటేల్ కొండాపూర్ డివిజన్ పరిధిలోని సిద్ధిక్‌నగర్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

**శేరిలింగంపల్లి :** అంబేద్కర్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని చందానగర్, మియాపూర్, హఫిజ్‌పేట్ , అల్విన్ కాలనీ, వివేకనంద్ నగర్, గచ్చిబౌలి, కొండాపూర్, మాదాపూర్ డివిజన్‌లలో, కాలనీలలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎంఎల్ఎ ఆరెకపూడీ గాంధీ, కార్పొరేటర్‌లు మంజుల రఘునాథ్ రెడ్డి, ఉప్పాలపాటి శ్రీకాంత్, దొడ్ల వెంకటేష్, విచ్చేసి కార్యక్రమంలో పాల్గొని అంబేద్కర్ విగ్రహనికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నాయకులు రఘునాథ్‌రెడ్డి, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**ఇబ్రహీంపట్నం :** అంబేద్కర్ జయంతి సందర్భంగా ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డిలు సిపిఐ నాయకులతో పాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు,ప్రజా సంఘాలు,కుల సంఘాలు,ప్రజలు పాల్గొన్ని పూలమాల వేసి ఘనంగా నివాళ్ళులర్పించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ గురునాథ్ రెడ్డి ,బి మహీపాల్,సిపిఐ నాయకులు కావలి నర్సింహ్మా,పి నీలమ్మ,కావలి సురేష్ పాల్గొన్నారు.

**షాద్‌నగర్:** అంబేద్కర్ ఆశన సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సూచించారు. షాద్‌నగర్ ముఖ్యకూడలిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. షాద్‌నగర్ డివిజన్‌తోపాటు కొత్తూరు, నందిగామ, ఫరూక్‌నగర్, కేశంపేట, కొందుర్గు, జిల్లేడు చౌదరిగూడ మండల కేంద్రాలతోపాటు గ్రామాల్లో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందె మోహన్, మున్సిపల్ కమీషనర్ సునీత, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సులోచన కృష్ణారెడి, వైస్‌చైర్మన్ బాబర్‌ఖాన్, మాజీ జడ్పిటిసి వెంకట్‌రాంరెడ్డి, గిరిజన విభాగం రాష్ట్ర కోఆర్డినేటర్ రఘునాయక్, మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వం, మాజీ చైర్మన్ యాదయ్య యాదవ్, శివశంకర్ గౌడ్, కత్తి చంద్రశేఖర్ అప్ప, దళిత నేతలు బాదేపల్లి సిద్దార్థ, రవి, నాగిసాయిలు పాల్గొన్నారు. ఫరూఖ్‌నగర్ మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయం అవరణలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సమితి తాలుకా అధ్యక్షుడు పి.వెంకట్‌రాంరెడ్డి ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, మండల అధ్యక్షుడు డి.రవీందర్, టిజి శ్రీనివాస్, రవీందర్, రవికుమార్ గౌడ్, సిద్దం విఠలయ్య, జాంగారి నర్సింలు, వెంకటేష్, సుధాకర్, మేకల వెంకటేష్, బీరప్ప, రాఘవేందర్, కుడుముల మల్లేష్, ప్రసాద్, శేఖర్, రవూఫ్, జంగరాజ్, ఆనందీశ్వర్‌రెడ్డి, శేఖర్‌గౌడ్, మురళి, మహేష్‌లు పాల్గొన్నారు.

